


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

18 మార్చి ,2025 మంగళవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


### అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి 48 గంటల

# సమ్మె ప్రారంభం

- మిర్యాలగూడ ప్రాజెక్టులో పాల్గొన్న 100 అంగన్వాడీలు





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 17:-** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 17, 18న 48 గంటల సమ్మెలో భాగంగా సోమవారం మొదటి రోజు సమ్మె మిర్యాలగూడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 50 శాతం జరిగింది. దాదాపు 100 అంగన్వాడీ కేంద్రాలు మూత పడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) కార్యదర్శి బొందు పార్వతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి పట్టణ కార్యదర్శి తిరుపతి రామ్మూర్తిలు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెల ఒకటిన వేతనాలివ్వాలని, అంగన్వాడీలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా వంటి పూట బడి, మే నెల అంతా ఇద్దరికీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ %శ్రీ%చేశారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 2లక్షలు, ఆయాకు ఒక లక్ష, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు వీటితో పాటు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే ప్రస్తుత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీద బేగం, షాహీన్ పాల్గొన్నారు.

### రెండు నెలల తర్వాత జరిగిన ప్రజావాణికి

# 4 ఫిర్యాదులు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 17:-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు నాలుగు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం నిర్వహించిన రెండో ప్రజావాణి సందర్భంగా తక్కువ ఫిర్యాదులు అందాయని, వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ మిర్యాలగూడ, దామరచర్ల ప్రాజెక్టుల ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రేఖల మమత, ఎన్. చంద్రకళ,,హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, ఎంఎఓ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఎస్. గీతవాణి, ఎంఎఓ డి.సైదానాయక్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, ఎండి.అన్వర్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి.నవీన్, ఎంఇఓ ఎల్. బాలునాయక్, మునిసిపల్ శబాజ్ లు పాల్గొన్నారు.



### ఇంటింటి సర్వేచేసి స్థానిక సమస్యలపై

# గ్రామపంచాయతీ

- కార్యదర్శి పెండెం నాగమణికి వినతిపత్రం
- సిపిఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్



**గరిడేపల్లి-నవభూమి:** అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి స్థానిక సమస్యలపై సిపిఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ పంచాయతీ కార్యదర్శి పెండెం నాగమణి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఒకటవది గ్రామంలో చెరువు కాలువ నుండి నీరు సరిగా రాకపోవటం మూలాన గ్రామములో మధ్యలో కాలువ ఉండటం మూలాన డ్రైనేజీ మొత్తం కూడా కాలువలకు రావటం వలన ఇరుపక్కల ఉన్న ఇండ్లకి దుర్వాసన తో పాటు దోమలు పాములు ఉన్నాయని ఈ కాలువరి వెంటనే నిర్మాణం చేయాలని రెండవది లెవెన్ కె.వి లైన్ గ్రామములో సుమారు 20 ఇండ్ల మీద నుంచి ఉండటం మూలాన గాలి దుమ్ము వర్షం వచ్చినప్పుడు పిడుగులు పడ్డ సందర్భాల్లో వైర్లు తెగే అవకాశం ఉంది కావున సంబంధిత అధికారులు తో మాట్లాడి 11 కి వీలు అన్ని ఊరు బయట నుండి వేయించాలని మండల కార్యదర్శి యాకూబ్ కోరారు మూడవది జాబ్ కార్డులు అర్హులైన వాళ్ళందరికీ ఇవ్వాలని డిమాండ్ నాలుగవది గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక సంవత్సరం పాటు కొత్త పెన్షన్లు ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 14 నెలలు అవుతున్న కొత్త పెన్షన్ ఇవ్వకపోవడం కోల్పోయిన ఆడవాళ్లు వృద్ధులు చాలామంది బాధపడుతున్నారని వెంటనే కొత్త పెన్షన్లు శాంక్షన్ చేయాలని ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు ఆత్మ భరోసా పథకము లో భూమిలేని పేద వాళ్ళందరికీ సంవత్సరానికి 12000 ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు దీన్ని వెంటనే అమలు చేయాలని 2024 నవంబర్ డిసెంబర్ లో ఉపాధి హామీకి సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు కళ్యాణ్ లక్ష్మి పథకం తో పాటు తులం బంగారం ఇస్తామని అప్పుడు హామీ ఇచ్చి అమలు చేయకపోవడం బాధాకరమన్నారు రేపు రెవిన్యూ కార్యాలయం ముందు జరిగే ధర్నాకి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మార్కాపూర్ వీరస్వామి జిలకర పెంటయ్య ప్రమీల బెజ్జం వెంకమ్మ లక్ష్మల్ల బిక్షం రేవూరి అగ్నిసు అహ్మద్ బి చిలక బత్తిని అరవింద కనుగంటి సైదమ్మ తాళ్ల కిరణ్ లచ్చిమాల పెంటమ్మ పాపమ్మ అమీనా చంద్రకళ యాట పద్మ వెంకటరమణ మేరమ్మ లక్ష్మి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా స్వామివారికి క్షీరాభిషేకం

# కట్ట మైసమ్మ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ

### నూతన అధ్యక్షుడిగా ముప్పిడి శ్రీనివాస్ గౌడ్

### ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం కట్ట మైసమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో పెద్ద చెరువు నీటి సంఘం సర్వ సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ నేపథ్యంలో కట్టమైసమ్మ దేవాలయ పునర్ నిర్మించాల్సిన నేపథ్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా పెద్ద చెరువు నీటి సంఘం, కట్ట మైసమ్మ దేవాలయ పునర్నిర్మాణ కమిటీ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా. ఉపాధ్యక్షులుగా మోటే రాజు ,ప్రధాన కార్యదర్శిగా దొడ్డమోని దినేష్ యాదవ్, సహాయ కార్యదర్శిగా గోరుగంటి బాలయ్య, నరసింహ ,కోశాధికారిగా వంగూరి సైదులు, కుమ్మెర చంద్రయ్య, సంస్కృతిక కార్యదర్శిగా సొల్లు శంకర్లను ,ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం రైతులు బొక్క బాల్రెడ్డి, కొయ్యడ నరసింహ గౌడ్,గునిగంటి మల్లేష్ గౌడ్, కుక్క స్వామి, చీరాలచిన నరసింహ, మోటే మహేష్ గోరుగంటి రాజు, సొల్లు లింగయ్య పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



**కోదాడ మార్చి17(నవభూమి ప్రతినిది)** మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని గుడిబండ రోడ్లు వాహనదారులకు స్థానికులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. వాహనాలను అతివేగంగా పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ నడపకూడదు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ప్రమాదాలు జరగకుండా అందరూ వాహనదారుడు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సక్కుబాయమ్మ మృతి కుటుంబానికి తీరని లోటు

**కోదాడ మార్చి 17(నవభూమి ప్రతినిధి)** సక్కుబాయమ్మ మృతి కుటుంబానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన యారగాని రాధాకృష్ణ తల్లి యరగాని సక్కుబాయమ్మ మృతి చెందడంతో ఆమె మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈర్ల నవరత్తంరెడ్డి , కుక్కడపు నాగరాజు, గొరెముచ్చు సిద్ధయ్య, పసుపులేటి రమేష్, చుక్క బ్రహ్మం గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఐక్య పోరాటాల ద్వారానే

# హక్కులను సాధించుకోవాలి

◆ **ఎస్టిటి సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు**



**భూదాన్‌పోచంపల్లి నవభూమి మార్చి 17** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఎస్జిటి పోచంపల్లి శాఖ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దశరథ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం ఐక్యతంగా ఉండి పోరాటాల ద్వారా సాధించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఎస్టిటి పోచంపల్లి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది .అధ్యక్షులుగా పి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎం కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులుగా నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఈ రాంబాబు, ఎం లక్ష్మి ప్రధాన కార్యదర్శిగా కే శ్రీధర్, కోశాధికారిగా సిహెచ్ అనంతలక్ష్మి, కార్యదర్శులుగా కే మాధవి లత ,మాధవి, కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి బి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పి అనిత, ఆ ఆడిట్ కమిటీ కన్వీనర్ గా వాణిశ్రీ ,కార్యవర్గ సభ్యులుగా శ్యామ్ కుమార్, శ్రీలత ,జగదీశ్వర్, నర్మదా, ప్రత్యేక సలహాదారులుగా ఎం సుచిత, రాధిక ,రామ్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బి శ్రీరాములు ,సత్తయ్య, రాష్ట్ర బాధ్యులు బి కృష్ణమూర్తి ,ఎస్జిటి మాజీ అధ్యక్షులుఎం సుచిత, ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ ,పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారికి క్షీరాభిషేకం

◆ **క్షీరాభిషేకంలో పాల్గొన్న ధర్మకర్తల మండలి**







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 17** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో గల శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవాలయ తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఘనంగా క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రామాధిక ఆరగింపు, గరుడ దివాసం ,హారతి, మంత్రపుష్పం మూలమంత్ర నిత్య హెూమం, లఘు పూర్ణాహుతి, బలిహరణ, కార్యక్రమాలను నిర్వహించగా ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 108 కళాశాలతో స్వామివారికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి పాలతో అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి ,కొంగరి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, ధర్మకర్తలు దేవగారి ధనుంజయ, మోడపు అశోక్ గౌడ్, మునుకుంట్ల రామ్ కుమార్ గౌడ్, గోదాసు శ్రీనివాస్ మన్నే దానయ్య, పోతగల్ల రవి ,దోరగాళ్ల ప్రభాకర్ కొండమడుగు భాస్కర్ ,గోలకొండ సుగుణమ్మ మల్లయ్య., ఈటమోనీధనలక్ష్మి పాండు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్‌గా

# మిర్యాలగూడ వాసి శ్రావణి ఎంపిక



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 17:-** ఇటీవల టీజీపిఎస్సీ నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలో ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వార్డెన్ గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కొప్పోలు శ్రావణి ఎంపికయ్యారు. సోమవారం విడుదల చేసిన టీజీపీఎస్సీ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 902 జోనల్ స్థాయిలో 225 ర్యాంకు సాధించారు. ఎలాంటి కోచింగ్ లేకుండా ఇంటి వద్దనే సిద్ధమయి కేవలం ఒకటి రెండు సార్లు మాత్రమే గ్రంధాలయానికి వెళ్లి అవసరమైన మెటీరియల్ సేకరించి సొంతంగా సిద్ధమయ్యి పరీక్ష రాశారు. భర్త నాగవేల్లి వెంకన్న త్రిపురారం మండలం రాజేంద్రనగర్ లో ప్రభుత్వ టీచర్గా పని చేస్తున్నారు, ఆయన ప్రోత్సాహంతో చదివి మొదటిసారే హాస్టల్ వార్డెన్ గా ఎంపికయ్యారు. ఆమెకు తల్లిదండ్రులు కొప్పోలు నిరంజన్, సంధ్య ప్రోత్సహించారు. హాస్టల్ వార్డెన్ ఎంపిక కావడం పట్ల భర్త, తల్లిదండ్రులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు

# మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టులో 119 అంగన్వాడీల్లో సమ్మె జరగలేదు

పిఓ మమత





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 17:-** మిర్యాలగూడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 119 అంగన్వాడీ కేంద్రాలు పని చేశాయని, 75 కేంద్రాల్లోనే సమ్మె జరిగిందని మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖాల మమత సోమవారం విలఖరులకు తెలిపారు. సోమవారం పట్టణంలోని పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి రోజు వారి కార్యక్రమం ప్రభావితం కాకుండా పర్యవేక్షించిన అనంతరం ఆమె మాట్లాడుతూ సమ్మెలో ఉన్న కేంద్రాల గురించి ఉన్నత అధికారులకు నివేదించడం జరిగిందని ఆమె తెలిపారు. సీఐటీయూ అనుబంధ యూనియన్ మాత్రమే సమ్మె పిలుపు ఇవ్వగా ఆ యూనియన్ వారే పాల్గొన్నారని, ఎఐటీయుసి, ఐఎన్టియుసి యూనియన్ వారు పాల్గొనలేదని ఆమె తెలిపారు. సమ్మె అనంతరం ఆయా కేంద్రాలకు టిహెచ్ఆర్ రూపంలో పౌష్టికాహారం ఇంటికి వెళ్లి ఇవ్వగలమని ఆమె తెలిపారు.


# హెచ్డబ్లూఓగా రాష్ట్ర స్థాయి ర్యాంక్‌తో ఎంపికయిన కవిత



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 17:-** టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ ఒన్, టూ ఫలితాల్లో మిర్యాలగూడ మేరెడ్డి రాంచంద్రరెడ్డి స్మారక గ్రంథాలయంలో చదివిన మేఘవత్ కవిత రాష్ట స్థాయిలో 329వ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. త్రిపురారం మండలం వస్రాంతండా పరిధిలోని నడిమి తండాకు చెందిన కవిత గత కొంత కాలంగా ఎటువంటి కోచింగ్ లేకుండా స్వతహాగా ప్రిపేరయి ఉద్యోగం సాధించారు. కవిత ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు గిరిజన గురుకుల పాఠశాల ఇబ్రహీంపట్నం, ఇంటర్ అరవింద కళాశాల, డిగ్రీ సమత కళాశాల, పీజీ శాంతినికేతన్ కళాశాల మిర్యాలగూడలో పూర్తి చేశారు.కవిత రాష్ట స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# తిరుమలలో తలనీలాలు సమర్పించుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 17:-**తిరుమల తిరుపతి దేవస్థానంలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సోమవారం దర్శించుకున్నారు. శ్రీవారి ఆశీస్సులతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో, రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి తల నీలాలు అర్పించారు.




## రాష్ట్ర ఆర్థిక స్థితి యువత భుజస్కంధాలపైనే...

# ఆర్థిక భవిష్యత్ నిర్ణేతలు వారే




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 17:-** రాష్ట్రం ఆర్థికంగా ముందడుగు వేయాలంటే యువత తమ బాధ్యతను గుర్తెరిగి నడుచుకోవాలని, రాష్ట్ర ఆర్థిక భవిష్యత్ నిర్ణేతలు వారేనని ప్రొఫెసర్ ఇ. పురుషోత్తం పేర్కొన్నారు. కెవిఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్.ఉపేందర్ అధ్యక్షతన ఐసిఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగం మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ ప్రాస్పెక్టస్ అండ్ చాలెంజెస్ అనే అంశం పై జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సులో భాగంగా మొదటిరోజు కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొన్న ఆయన సదస్సునుద్దేశించి మాట్లాడుతూ నూతన అభివృద్ధి విధానాలు, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు, ఆర్థిక సంక్షోభాల పరిష్కారాలపై ప్రసంగించారు. తెలంగాణా ఎకనామిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ముత్యం రెడ్డి ఆర్థిక విధానాలలో సోషలిజం మార్కెట్ ఎకానమీ మధ్య వ్యత్యాసం, వాటి ప్రయోజనాలు, మౌలిక భేదాలు, సామాజిక సామాన్య అభివృద్ధిగురించి తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణా ధనిక రాష్ట్రమేకాని, ప్రజలు బీదలుగా మారడానికి కారణాలను విశ్లేశించుకోవాలని, నేటి తెలంగాణా యువత ప్రతీ విషయంలో అనాసక్తతను కనబరిచి, నిర్వీర్య స్థితిలోకి వెళ్తోందని, వారి అసమర్థత రాష్ట్ర ఆర్థిక స్థితిని దిగజారుస్తోందని, యువత ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొని రాష్ట్ర ఆదాయ మార్గాన్ని పెంచేవిధంగా ఆలోచించాలని సూచించారు. రాష్ట బడ్జెట్ లో విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని తెలంగాణా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎ. పున్నయ్య పేర్కొన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ విజిటింగ్ ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ ఆర్థిక నిర్వహణ, ఆర్థిక సంస్కరణలు, ఆర్థిక ప్రగతి తర్కానికి లోబడి ఉంటుందని పేర్కొన్నారు. నూతన ఆర్థిక వ్యూహాలు, వాటి ప్రభావం, ప్రజల జీవన ప్రమాణాలపై ఆర్థిక విధానాల విశ్లేషణ, కొత్త వ్యూహాల అవసరం, ఆర్థిక విధానాలు సాధికారత వృద్ధిలో ఎలా బలపడుతాయనే విషయాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎస్. రాములు ప్రసంగించారు. సదస్సులో దేశంలోని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశోధకులు పాల్గొని తమ పరిశోధనలతో పాటు ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, వినియోగం, మౌలిక సదుపాయాలు, మానవ వనరులకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రసంగించారు.









సదస్సు ముఖ్య ఉద్దేశ్యం ఆర్థిక సమతుల్యత, వ్యవస్థల మెరుగుదల, ఆర్థిక వృద్ధి, ప్రపంచ మార్కెట్ల ప్రభావం, మార్కెట్ దిశలు అని కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ నరేష్ పేర్కొన్నారు.సదస్సులో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధే ధ్యేయం

**తుంగతుర్తి, నవభూమి, :** జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఆదివారం తుంగతుర్తిలో ఎమ్మె ల్యే మందుల సామేలు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో త్వరలో చట్టం తేనుందన్నా రు. ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ ఉందని, 2026 జనాభా లెక్క ల ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. రాష్ట్రంలో అర్హులై న ప్రతి ఒక్కరికీ తెల్లరేషన్ కార్డు అందజేస్తామని, అదేవిధంగా త్వరలో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. బీసీ కులగణనపై కొన్ని ప్రతిపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని, 1.03 లక్షల మంది ఉద్యోగులు, 76 వేల డేటా ఎంట్రీ ఆపరేటర్లతో రూ.160కోట్ల వ్యయంతో సామాజిక సర్వే నిర్వహించి కులగణన చేశామన్నారు. ఇది శాస్త్రీయంగా ఖచ్చితంగా నిర్వహించబడిందని, తప్పుదోవ పట్టించే ప్రచారం నమ్మవద్దన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం తన స్వస్థలమని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు.మాది రైతు ప్రభుత్వం: మంత్రి తుమ్మల ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. నిధులకొరత ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ, రైతుభరోసా పెంపు, సన్నధాన్యానికి బోనస్, భూమిలేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నామన్నారు. రైతులు



ఆయిల్‌ఫాం సాగుపై మొగ్గు చూపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ప్రతీ హామీని నెరవేరుస్తుందన్నారు.అభివృద్ధికి అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, దీనిపై మంత్రి ఉత్తమ్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే రూ.1400కోట్లు వెచ్చించి పనులు చేసిందన్నారు. వెలుగుపల్లి, రుద్రమ్మచెరువును, వెంపటి చెరువును రిజర్వాయర్ చేయాలని, ఎస్సారెస్పీ కాల్వలను ఆధునికీకరించాలని విజ్ఞప్తి చేశారు.తుంగతుర్తి కాంగ్రెసకు కంచుకోట : మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదని, నియోజకవర్గాన్ని కాపాడుకుందామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తితో తన బంధం విడదీయలేనిదన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.